05-01-2021 ప్రాత:మురళి ఓంశాంతి ''బాప్ దాదా'' మధువనం

**“మధురమైనపిల్లలూ - మీ నోటి నుండి ఎప్పుడూ ఓ ఈశ్వరా, ఓ బాబా అన్న పదాలు వెలువడకూడదు, ఇది భక్తి మార్గపు అభ్యాసము”**

**ప్రశ్న:-** పిల్లలైన మీరు శ్వేత వస్త్రాలను ఎందుకు ఇష్టపడతారు? ఇది ఏ విషయానికి ప్రతీక?

**జవాబు:-** ఇప్పుడు మీరు ఈ పాత ప్రపంచము నుండి జీవిస్తూ మరణించారు కావున మీకు శ్వేత వస్త్రాలంటే ఇష్టము. ఈ శ్వేత వస్త్రాలు మృత్యువును సూచిస్తాయి. ఎప్పుడైనా ఎవరైనా మరణించినప్పుడు, వారిపై కూడా శ్వేత వస్త్రాలను కప్పుతారు, పిల్లలైన మీరిప్పుడు మరజీవులుగా అయ్యారు.

**ఓంశాంతి.** ఆత్మిక తండ్రి కూర్చుని పిల్లలకు అర్థము చేయిస్తారు, ఆత్మిక అన్న పదము అనకుండా కేవలం తండ్రి అని అన్నా సరిపోతుంది. తండ్రి కూర్చుని పిల్లలకు అర్థము చేయిస్తారు. అందరూ తమను తాము సోదరులమనే పిలుచుకుంటారు. కావున తండ్రి కూర్చుని పిల్లలకు అర్థము చేయిస్తారు. అందరికీ అయితే అర్థం చేయించరు. అందరూ తమను తాము సోదరులమనే పిలుచుకుంటారు. గీతలో భగవానువాచ అని వ్రాయబడి ఉంది. ఇప్పుడు భగవానువాచ ఎవరి కోసం? అందరూ భగవంతునికి పిల్లలు. వారు తండ్రి కావున భగవంతుని పిల్లలందరూ సోదరులు. భగవంతుడే అర్థము చేయించి ఉంటారు, రాజయోగము నేర్పించి ఉంటారు. ఇప్పుడు మీ బుద్ధి తాళము తెరుచుకుంది. ప్రపంచములో ఇంకెవ్వరికీ కూడా ఇటువంటి ఆలోచనలు రాజాలవు. ఎవరెవరికైతే సందేశము లభిస్తూ ఉంటుందో, వారు స్కూలుకు వస్తూ ఉంటారు, చదువుకుంటూ ఉంటారు. ప్రదర్శిని అయితే చూసాము, ఇప్పుడు వెళ్ళి ఇంకాస్త విందామని భావిస్తారు. మొట్టమొదటి ముఖ్యమైన విషయము - జ్ఞానసాగరుడు, పతితపావనుడు, గీతా జ్ఞానదాత శివభగవానువాచ. వీరికి నేర్పించేవారు లేక అర్థము చేయించేవారు ఎవరు అన్నది వారికి మొట్టమొదట తెలియాలి. వారే ఆ పరమాత్మ, జ్ఞాన సాగరుడు, నిరాకారుడు. వారు సత్యము, కావున సత్యమునే తెలియజేస్తారు. కావున ఇక అందులో ఎటువంటి ప్రశ్న ఉత్పన్నమవ్వజాలదు. మాకు పరమపిత పరమాత్మ బ్రహ్మ ద్వారా రాజయోగాన్ని నేర్పిస్తారని మొట్టమొదట ఈ విషయంపై అర్థం చేయించాలి. ఇది రాజ్య పదవి. అందరికీ తండ్రి అయిన ఆ పారలౌకిక తండ్రి కూర్చుని అర్థం చేయిస్తారని, అందరికన్నా గొప్ప అథారిటీ వారేనని నిశ్చయం ఏర్పడితే, ఇక ఎటువంటి ప్రశ్నలు ఉత్పన్నమవ్వలేవు. వారు పతితపావనుడు కావున వారు తప్పకుండా తమ సమయానుసారంగానే ఇక్కడకు వస్తూ ఉండవచ్చు. ఇది అదే మహాభారత యుద్ధము అన్నది కూడా మీరు చూస్తారు. వినాశనము తర్వాత మళ్ళీ నిర్వికారీ ప్రపంచము రానున్నది. ఇది వికారీ ప్రపంచము. భారతదేశము నిర్వికారీగా ఉండేదని మనుష్యులకు తెలియదు. కొంచెం కూడా బుద్ధి నడవదు. గాడ్రేజ్ తాళము వేయబడి ఉంది. దాని తాళంచెవి ఒక్క తండ్రి వద్ద మాత్రమే ఉంది కావున వారినే జ్ఞానదాత, దివ్యచక్షు విధాత అని అంటారు. వారు జ్ఞానం యొక్క మూడవ నేత్రాన్ని ఇస్తారు. మిమ్మల్ని చదివించేవారు ఎవరు అన్నది ఎవ్వరికీ తెలియదు. దాదా చదివిస్తున్నారని భావిస్తారు, అందుకే విమర్శిస్తూ ఉంటారు, ఏదో ఒకటి అంటూ ఉంటారు - అందుకే, మొట్టమొదట ఈ విషయాన్నే అర్థం చేయించండి. ఇందులో శివభగవానువాచ అని కూడా వ్రాయబడి ఉంది. వారు సత్యము.

నేను పతితపావనుడైన శివుడిని. ఈ సాలిగ్రామాలను చదివించేందుకు నేను పరంధామము నుండి వచ్చాను అని తండ్రి అర్థం చేయిస్తారు. తండ్రి నాలెడ్జ్ ఫుల్. వారు సృష్టి ఆదిమధ్యాంతాల రహస్యాన్ని

అర్థం చేయిస్తారు. ఈ శిక్షణ ఇప్పుడు మీకు మాత్రమే అనంతమైన తండ్రి ద్వారా లభిస్తుంది. వారే సృష్టి రచయిత. వారు పతిత సృష్టిని పావనంగా తయారుచేసేవారు. ఓ పతితపావనా, రండి అని కూడా పిలుస్తారు కావున మొట్టమొదట వారి పరిచయమునే ఇవ్వాలి. ఆ పరమపిత పరమాత్మతో మీకున్న సంబంధము ఏమిటి? వారు సత్యము. వారు నరుని నుండి నారాయణునిగా అయ్యేందుకు సత్యమైన జ్ఞానాన్నిస్తారు. తండ్రి సత్యమని, వారే సత్య ఖండమును తయారుచేస్తారని పిల్లలకు తెలుసు. మీరు నరుని నుండి నారాయణునిగా అయ్యేందుకు ఇక్కడకు వస్తారు. బ్యారిస్టరు వద్దకు వెళ్తే, మేము బ్యారిస్టరుగా అయ్యేందుకు వచ్చామని భావిస్తారు. మమ్మల్ని భగవంతుడు చదివిస్తున్నారని మీకిప్పుడు నిశ్చయముంది. చాలా మంది నిశ్చయము కలిగి ఉంటూ కూడా మళ్ళీ సంశయబుద్ధి కలవారిగా అయిపోతారు, అప్పుడు నీవు భగవంతుడు చదివిస్తున్నారని అనేవాడివి కదా, మరి భగవంతుడిని వదిలి ఎందుకు వచ్చావు? అని వారితో మనుష్యులంతా అంటారు. సంశయము వచ్చినప్పుడే వదిలి వెళ్ళిపోతారు. ఏదో ఒక వికర్మ చేస్తారు. భగవానువాచ - కామము మహాశత్రువు, దానిపై విజయము పొందితేనే మీరు జగత్ జీతులుగా అవుతారు. ఎవరైతే పావనంగా అవుతారో, వారే పావన ప్రపంచములోకి వెళ్తారు. ఇక్కడ ఉన్నది రాజయోగం యొక్క విషయమే. మీరు అక్కడకు వెళ్ళి రాజ్యము చేస్తారు. మిగిలిన ఆత్మలంతా తమ లెక్కాచారాలను తీర్చుకొని తిరిగి ఇంటికి వెళ్ళిపోతారు. ఇది వినాశన సమయము. సత్యయుగ స్థాపన తప్పకుండా జరుగుతుందని ఇప్పుడు బుద్ధి చెప్తుంది. పావన ప్రపంచమని సత్యయుగాన్ని అంటారు. మిగిలినవారంతా ముక్తిధామానికి వెళ్ళిపోతారు. వారు మళ్ళీ తమ-తమ పాత్రలను రిపీట్ చేయాలి. పావనంగా అయి పావన ప్రపంచానికి యజమానులుగా అయ్యేందుకు మీరు కూడా మీ పురుషార్థము చేస్తూ ఉంటారు. అందరూ తమను తాము అధికారులుగా భావిస్తారు కదా. ప్రజలు కూడా యజమానులే. ఇప్పుడు ప్రజలు కూడా మా భారతదేశము అని అంటారు కదా. గొప్ప-గొప్ప వ్యక్తులు, సన్యాసులు మొదలైనవారు కూడా మా భారతదేశము అని అంటారు. ఈ సమయంలో భారతదేశములో అందరూ నరకవాసులుగా ఉన్నారని మీరు అర్థం చేసుకుంటారు. ఇప్పుడు మనము స్వర్గవాసులుగా అయ్యేందుకు రాజయోగాన్ని నేర్చుకుంటున్నాము. అందరూ స్వర్గవాసులుగా అవ్వరు. ఈ జ్ఞానము ఇప్పుడు లభించింది. ఆ మనుష్యులందరూ శాస్త్రాలను వినిపిస్తారు. వారు శాస్త్రాల అథారిటీ. ఈ భక్తి మార్గపు వేద శాస్త్రాలు మొదలైనవన్నీ చదవడంతో మెట్లు కిందకు దిగుతూ వస్తారని తండ్రి అంటారు. ఇదంతా భక్తి మార్గము. భక్తి మార్గము పూర్తి అయినప్పుడే నేను వస్తానని తండ్రి అంటారు. నేనే వచ్చి భక్తులందరికీ భక్తి ఫలమును ఇవ్వాలి. మెజారిటీ భక్తులదే. ఓ గాడ్ ఫాదర్ అని అందరూ పిలుస్తూ ఉంటారు. భక్తుల నోటి నుండి ఓ భగవంతుడా, ఓ గాడ్ ఫాదర్ అని తప్పకుండా వెలువడుతుంది. ఇప్పుడు భక్తికి మరియు జ్ఞానానికి వ్యత్యాసముంది కదా. మీ నోటి నుండి ఎప్పుడూ ఓ ఈశ్వరా, ఓ భగవంతుడా అనే పదాలు వెలువడవు. మనుష్యులకైతే అర్ధకల్పముగా ఈ అభ్యాసం ఏర్పడింది. వారు మన తండ్రి అని మీకు తెలుసు, మీరు ఓ బాబా అని అనకూడదు. తండ్రి నుండైతే మీరు వారసత్వాన్ని తీసుకోవాలి. మొట్టమొదట మేము తండ్రి నుండి వారసత్వము తీసుకుంటామనే నిశ్చయం మీకు ఉంది. తండ్రి పిల్లలను వారసత్వము తీసుకునేందుకు అధికారులుగా తయారుచేస్తారు. వీరు సత్యమైన తండ్రి కదా. వీరు నా పిల్లలని, వీరికి నేను జ్ఞానామృతాన్ని త్రాగించి, జ్ఞానచితిపై కూర్చోబెట్టి, గాఢమైన నిద్ర నుండి మేల్కొల్పి, స్వర్గములోకి తీసుకువెళ్తానని తండ్రికి తెలుసు. ఆత్మలు అక్కడ శాంతిధామము మరియు సుఖధామములో ఉంటాయని తండ్రి అర్థం చేయించారు. సుఖధామాన్ని నిర్వికారీ ప్రపంచమని అంటారు. దేవతలు సంపూర్ణ నిర్వికారులు కదా. అది స్వీట్ హోమ్ (మధురమైన ఇల్లు). అది మన ఇల్లు అని, పాత్రధారులైన మనం ఆ శాంతిధామము నుండి ఇక్కడకు పాత్రను అభినయించేందుకు వస్తామని మీరు తెలుసుకున్నారు. ఆత్మలమైన మనము ఇక్కడి నివసించేవారము కాదు. ఆ పాత్రధారులు ఇక్కడి నివాసులు. వారు కేవలం ఇంటి నుండి వచ్చి డ్రెస్సు మార్చుకొని పాత్రను అభినయిస్తారు. మన ఇల్లు శాంతిధామమని, అక్కడకు మనము తిరిగి వెళ్తామని మీరు భావిస్తారు.

ఎప్పుడైతే పాత్రధారులందరూ స్టేజి పైకి వచ్చేస్తారో, అప్పుడు మళ్ళీ తండ్రి వచ్చి అందరినీ తిరిగి తీసుకువెళ్తారు, అందుకే వారిని లిబరేటర్ (ముక్తిదాత), గైడ్ (మార్గదర్శకుడు) అని కూడా అంటారు. వారు దుఃఖహర్త-సుఖకర్త కావున ఇంతమంది మనుష్యులు ఎక్కడకు వెళ్తారు? ఆలోచించండి - పతితపావనుడిని పిలుస్తారు, ఎందుకని? తమ మృత్యువు కోసము పిలుస్తారు, దుఃఖపు ప్రపంచములో ఉండాలని అనుకోరు, అందుకే ఇంటికి తిసుకువెళ్ళండి అని అంటారు. వీరంతా కేవలం ముక్తిని మాత్రమే ఒప్పుకుంటారు. భారతదేశపు ప్రాచీన యోగము కూడా ఎంత ప్రసిద్ధమైనది. ప్రాచీన రాజయోగాన్ని నేర్పించేందుకు విదేశాలకు కూడా వెళ్తారు. వాస్తవానికి హఠయోగులకు రాజయోగము గురించి తెలియదు. వారి యోగమే తప్పు కావున మీరు వెళ్ళి సత్యమైన రాజయోగాన్ని నేర్పించాలి. మనుష్యులు సన్యాసుల కాషాయ వస్త్రాలను చూసి వారిని ఎంతగా గౌరవిస్తారు. బౌద్ధ ధర్మములో కూడా సన్యాసులు కాషాయ వస్త్రాలు ధరించడం చూసి వారిని చాలా గౌరవిస్తారు. సన్యాసులు తర్వాత వస్తారు. బౌద్ధ ధర్మములో కూడా ప్రారంభములో సన్యాసులు ఉండరు. ఎప్పుడైతే పాపము పెరుగుతుందో, అప్పుడు బౌద్ధ ధర్మములో సన్యాస ధర్మము స్థాపనవుతుంది. మొదట్లో అయితే ఆ ఆత్మలు పై నుండి వస్తాయి. వారి సంఖ్య అంతా వస్తుంది. ప్రారంభములోనే సన్యాసము నేర్పించి ఏం చేస్తారు, సన్యాసం తర్వాత ప్రారంభమవుతుంది. అది కూడా ఇక్కడి నుండే కాపీ చేస్తారు. సన్యాసులను గౌరవించేవారు క్రైస్తవులలో కూడా చాలామంది ఉన్నారు. కాషాయ వస్త్రాలు హఠయోగులవి. మీరైతే ఇళ్ళు-వాకిళ్ళను వదలకూడదు. శ్వేత వస్త్రాల బంధనము లేదు కానీ శ్వేత వస్త్రాలు ధరించడం మంచిది. మీరు భట్టీలో ఉన్నారు కావున మీ డ్రెస్సు కూడా ఇదే అయిపోయింది. ఈ రోజుల్లో శ్వేత వస్త్రాలను చాలామంది ఇష్టపడతారు. మనుష్యులు మరణించినప్పుడు కూడా తెల్ల దుప్పటి కప్పుతారు. మీరు కూడా ఇప్పుడు మరజీవాగా అయ్యారు కావున తెల్ల డ్రెస్సు మంచిది.

మొట్టమొదట ఎవరికైనా తండ్రి పరిచయమును ఇవ్వాలి. ఇద్దరు తండ్రులున్నారు, ఈ విషయాలు అర్థము చేసుకునేందుకు సమయం పడుతుంది. ప్రదర్శినీలో అంతగా అర్థము చేయించలేరు. సత్యయుగంలో ఒకే తండ్రి ఉంటారు. ఈ సమయంలో మీకు ముగ్గురు తండ్రులున్నారు, ఎందుకంటే భగవంతుడు ప్రజాపిత బ్రహ్మా తనువులోకి వస్తారు, వారు కూడా అందరికీ తండ్రే. లౌకిక తండ్రి కూడా ఉన్నారు. అచ్ఛా, ఇప్పుడు ముగ్గురు తండ్రులలోనూ ఉన్నతమైన వారసత్వం ఎవరిది? నిరాకారుడైన తండ్రి వారసత్వమునెలా ఇవ్వాలి. వారు బ్రహ్మా ద్వారా ఇస్తారు. ఈ చిత్రముపై మీరు చాలా బాగా అర్థము చేయించవచ్చు. శివబాబా నిరాకారుడు మరియు ఈ ప్రజాపిత బ్రహ్మా ఆదిదేవుడు, గ్రేట్ గ్రేట్ గ్రాండ్ ఫాదర్. శివుడినైన నన్ను మీరు గ్రేట్ గ్రేట్ గ్రాండ్ ఫాదర్ అని అనరు. నేను అందరికీ తండ్రిని. ఇతను ప్రజాపిత బ్రహ్మా. మీరందరూ సోదరీ-సోదరులు. స్త్రీ-పురుషులైనా కానీ బుద్ధి ద్వారా మేము సోదరీ-సోదరులము అని మీకు తెలుసు. తండ్రి నుండి వారసత్వము తీసుకుంటారు. సోదరీ-సోదరులు పరస్పరములో ఆసురీ కార్యకలాపాలు చేయజాలరు. ఒకవేళ ఇరువురికీ పరస్పరంలో వికారీ దృష్టి ఆకర్షించినట్లైతే పడిపోతారు. తండ్రిని మర్చిపోతారు. మీరు నా పిల్లలుగా అయి మళ్ళీ ముఖమును నల్లగా చేసుకుంటారా అని తండ్రి అంటారు. అనంతమైన తండ్రి కూర్చుని పిల్లలకు అర్థం చేయిస్తున్నారు. మీకు ఈ నషా ఎక్కి ఉంది. గృహస్థ వ్యవహారములో కూడా ఉండాలని తెలుసు. లౌకిక సంబంధీకులతో పాటు ఉండాలి, తోడును నిర్వర్తించాలి. లౌకిక తండ్రిని మీరు తండ్రి అనే అంటారు కదా. వారిని మీరు సోదరుడని అనలేరు. సాధారణ రీతిలో తండ్రిని తండ్రి అనే అంటారు. వీరు మా లౌకిక తండ్రి అని బుద్ధిలో ఉంటుంది. జ్ఞానమైతే ఉంది కదా. ఈ జ్ఞానము చాలా విచిత్రమైనది. ఈ రోజుల్లో పేరుతో కూడా పిలుస్తారు, కానీ ఎవరైనా విజిటర్స్ లేక బయటివారి ముందు అన్నయ్య అని పిలిస్తే, వీరి తల పోడైపోయిందేమోనని అనుకుంటారు. ఇందులో చాలా యుక్తి కావాలి. మీది గుప్త జ్ఞానము, గుప్త సంబంధము. ఇందులో చాలా యుక్తితో నడుచుకోవాలి. కానీ ఒకరికొకరు గౌరవం ఇవ్వడం మంచిది. లౌకికం వారితో కూడా తోడును నిర్వర్తించాలి. బుద్ధి పైకి వెళ్ళిపోవాలి. మేము బాబా నుండి

వారసత్వము తీసుకుంటున్నాము. అయితే చిన్నాన్నను చిన్నాన్న అని, తండ్రిని తండ్రి అనే పిలవాలి. ఎవరైతే బి.కె.లుగా అవ్వలేదో, వారు సోదరీ-సోదరులమని భావించరు. ఎవరైతే బ్రహ్మాకుమార-కుమారీలుగా అయ్యారో, వారే ఈ విషయాలను అర్థము చేసుకుంటారు. బయటివారు విని మొదట ఆశ్చర్యపోతారు. ఇందులో అర్థము చేసుకునేందుకు చాలా మంచి బుద్ధి కావాలి. తండ్రి పిల్లలైన మీ బుద్ధిని చాలా విశాలంగా తయారుచేస్తారు. మీరు మొదట హద్దులోని బుద్ధి కలిగి ఉండేవారు. ఇప్పుడు బుద్ధి అనంతం వైపుకు వెళ్తుంది. వారు మన అనంతమైన తండ్రి. వీరంతా మన సోదరీ సోదరులు. కానీ సంబంధాలలో కోడలిని కోడలు అని, అత్తను అత్త అనే అంటారు, అంతేకానీ అక్కయ్యా అని అనరు. రావడమైతే ఇద్దరూ వస్తారు కానీ ఇంట్లో ఉంటూ కూడా చాలా యుక్తిగా నడుచుకోవాలి. లోకుల కోసం కూడా అలా వ్యవహరించవలసి ఉంటుంది. లేకపోతే వీరు పతిని అన్నయ్య అని, అత్తను అక్కయ్యా అని పిలుస్తున్నారు, వీరేమి నేర్చుకుంటున్నారని అంటారు. ఈ జ్ఞానపు విషయాలు గురించి మీకే తెలుసు, ఇంకెవ్వరికీ తెలియవు. మీ గతి-మతి మీకే తెలియాలని అంటారు కదా. ఇప్పుడు మీరు వారి పిల్లలుగా అయ్యారు కావున మీ గతి-మతి మీకే తెలియాలి. చాలా సంభాళించుకుంటూ నడుచుకోవలసి ఉంటుంది. ఎక్కడా ఎవ్వరూ తికమకపడకూడదు. కావున ప్రదర్శినీలో కూడా మమ్మల్ని చదివించేవారు భగవంతుడని మీరు మొట్టమొదట అర్థము చేయించాలి. ఇప్పుడు వారు ఎవరో చెప్పండి? నిరాకారుడైన శివుడా లేక శ్రీకృష్ణుడా? శివ జయంతి తర్వాత కృష్ణ జయంతి వస్తుంది, ఎందుకంటే తండ్రి రాజయోగాన్ని నేర్పిస్తారు. పిల్లల బుద్ధిలోకి వచ్చింది కదా. ఎప్పటివరకైతే శివపరమాత్మ రారో, అప్పటివరకు శివజయంతిని జరుపుకోలేరు. ఎప్పటివరకైతే శివుడు వచ్చి కృష్ణపురిని స్థాపన చేయరో, అప్పటివరకు కృష్ణజయంతిని కూడా ఎలా జరుపుకోగలరు. కృష్ణుని జన్మనైతే జరుపుకుంటారు కానీ అర్థము చేసుకోరు. కృష్ణుడు యువరాజు, మరి తప్పకుండా సత్యయుగములో యువరాజుగా ఉంటారు కదా. దేవీ దేవతల రాజధాని ఉంటుంది. కేవలం ఒక్క కృష్ణునికి మాత్రమే రాజ్యము లభించి ఉండదు కదా. తప్పకుండా కృష్ణపురి ఉంటుంది కదా. దానిని కృష్ణపురి అని, దీనిని కంసపురి అని అంటారు. కంసపురి సమాప్తమై మళ్ళీ కృష్ణపురి స్థాపన జరిగింది కదా. అది భారతదేశములోనే ఉంటుంది. కొత్త ప్రపంచంలో కంసుడు మొదలైనవారు ఉండజాలరు. కలియుగాన్ని కంసపురి అని అంటారు. ఇక్కడ ఎంతమంది మనుష్యులున్నారో చూడండి. సత్యయుగంలో కొంతమందే ఉంటారు. దేవతలు ఏ యుద్ధమూ చేయలేదు. కృష్ణపురి అనండి లేక విష్ణుపురి అనండి, దైవీ సంప్రదాయమనండి, ఆసురీ సంప్రదాయమనండి, అన్నీ ఇక్కడే ఉంటాయి. అంతేకానీ దేవతలకు మరియు అసురులకు యుద్ధం జరగలేదు, పాండవుల-కౌరవుల యుద్ధమూ జరగలేదు. మీరు రావణునిపై విజయము పొందుతారు. ఈ 5 వికారాలపై విజయాన్ని పొందినట్లయితే మీరు జగత్ జీతులుగా అయిపోతారని తండ్రి అంటారు, ఇందులో యుద్ధము చేసేది ఏమీ లేదు. యుద్ధము అన్నమాట ఉన్నట్లయితే అది హింస అవుతుంది. రావణునిపై విజయం పొందాలి కానీ అహింసాయుతంగా విజయం పొందాలి. కేవలం తండ్రిని స్మృతి చేసినట్లయితే మన వికర్మలు వినాశనమవుతాయి. యుద్ధము మొదలైనవాటి విషయమేమీ లేదు. మీరు తమోప్రధానంగా అయిపోయారు, ఇప్పుడు మళ్ళీ సతోప్రధానంగా అవ్వాలని తండ్రి అంటారు. భారతదేశపు ప్రాచీన రాజయోగము ప్రసిద్ధమైనది. నాతో బుద్ధియోగాన్ని జోడించినట్లయితే మీ పాపాలు భస్మమైపోతాయి అని తండ్రి అంటారు. తండ్రి పతిత పావనుడు కావున వారితో బుద్ధియోగాన్ని జోడించాలి, అప్పుడే మీరు పతితుల నుండి పావనంగా అయిపోతారు. ఇప్పుడు మీరు ప్రాక్టికల్ గా వారితో యోగాన్ని జోడిస్తున్నారు, ఇందులో యుద్ధము విషయమేమీ లేదు. ఎవరైతే బాగా చదువుకొని తండ్రితో యోగము జోడిస్తారో, వారే తండ్రి నుండి వారసత్వాన్ని పొందుతారు. అచ్ఛా.

మధురాతి మధురమైన ఆత్మిక పిల్లలకు మాత-పిత, బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్

మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. సోదర దృష్టిని అభ్యాసము చేస్తూ లౌకిక బంధనాలతో తోడును నిర్వర్తించాలి. చాలా యుక్తిగా నడుచుకోవాలి. వికారీ దృష్టి ఏ మాత్రమూ ఉండకూడదు. వినాశన సమయంలో సంపూర్ణ పావనంగా అవ్వాలి.

2. తండ్రి నుండి పూర్తి వారసత్వాన్ని తీసుకునేందుకు బాగా చదువుకోవాలి మరియు పతితపావనుడైన తండ్రితో యోగము జోడించి పావనంగా అవ్వాలి.

**వరదానము:-** బలహీనతలకు ఫుల్ స్టాప్ పెట్టి తమ సంపన్న స్వరూపాన్ని ప్రఖ్యాతము చేసే సాక్షాత్కార మూర్త భవ

విశ్వము, మీ కల్పక్రితపు సంపన్న స్వరూపాన్ని, పూజ్య స్వరూపాన్ని స్మరణ చేస్తూ ఉంది, కావున ఇప్పుడు మీ సంపన్న స్వరూపాన్ని ప్రాక్టికల్ లో ప్రఖ్యాతం చేయండి. గతించిన బలహీనతలకు ఫుల్ స్టాప్ పెట్టండి, దృఢ సంకల్పము ద్వారా పాత సంస్కార స్వభావాలను సమాప్తం చేయండి, ఇతరుల బలహీనతలను కాపీ చేయకండి, అవగుణాలను ధారణ చేసే బుద్ధిని నాశనం చేయండి, దివ్యగుణాలను ధారణ చేసే సతోప్రధాన బుద్ధిని ధారణ చేయండి, అప్పుడు సాక్షాత్కార మూర్తులుగా అవుతారు.

**స్లోగన్:-** మీ అనాది మరియు ఆది గుణాలను స్మృతిలో ఉంచుకుని వాటిని స్వరూపములోకి తీసుకురండి.